క్లుప్తంగా

ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన



సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రామానాయక్

గాండ్లపెంట: స్థానిక గ్రామ సచివాలయం, ప్రాథమిక ఉర్దూ పాఠశాల, పీహెచ్‌సీ, వైకేపీ కార్యాలయాలను గురువారం ఎంపీడీఓ రామానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల మోడల్ కోడ్ అఫ్ కాండక్టు (ఎంసీసీ) సంబంధించి ఏవైనా రాజకీయ పోస్టర్లు, ఫొటోలు ఉన్నాయోనని గదులను తనిఖీ చేశారు. గ్రామ సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించారు. కార్యాలయాల్లో రాజకీయాలకు సంబంధించిన ఎలాంటి పోస్టర్లు, రాతలు ఉండకూడదని, అటువంటివి ఏవైనా ఉంటే తొలగించాలని సిబ్బందికి సూచించారు.

జనరిక్ మెడికల్ షాప్ ప్రారంభం

కదిరి అర్బన్: పట్టణంలోని విజయాటాకీస్ రోడ్డులో సైదాపురం సొసైటీ ఆధ్వర్యంలో గురువారం నూతన జనరిక్ మెడికల్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మెడికల్‌షాపులో నాణ్యమైన జనరిక్ మందులు అతితక్కువ ధరకు లభిస్తాయన్నారు. సొసైటీ అధ్యక్షుడు ఆంజనేయులు, కో ఆపరేటివ్ సబ్ డివిజనల్ అధికారి ప్రభాకర్ నాయక్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ షాహిద్ బాషా, సీఈఓ హనుమంతరెడ్డి, కమిటీ సభ్యులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు ప్రచారంలో పాల్గొనొద్దు



మాట్లాడుతున్న తహసీల్దార్ శివశంకర్‌నాయక్

బత్తలపల్లి: చౌక దుకాణాల డీలర్లు రాజకీయ పార్టీల కార్యక్రమాలు, ప్రచారంలో పాల్గొనద్దని తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ శివనాగ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లు రాజకీయ నాయకులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారని ఫిర్యాదులు అందితే విచారణ చేసి విధుల నుంచి తొలగిస్తామన్నారు. స్టోర్లలో నాయకుల ఫొటోలు తొలగించాలని సూచించారు. సీఎస్‌డీటీ శారద, రెవెన్యూ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ అందరి బాధ్యత



అటవీ ఉత్పత్తులను తిలకిస్తున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్: అటవీ సంరక్షణ అందరి బాధ్యత అని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ (బెస్ట్) వైస్ చాన్సలర్ డాక్టర్ ఎస్ఎస్ బిలిగి పేర్కొన్నారు. గోరంట్ల వద్ద ఉన్న బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో గురువారం అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటడం, అటవీ ఉత్పత్తుల ప్రదర్శన, విద్యార్థులతో ప్రత్యేక సమావేశం, కమిటీల ఏర్పాటు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు అందమైన జీవితాన్ని అందించాలంటే మనమంతా చెట్ల పెంపకం, రక్షణ, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అటవీ సంపదను రక్షించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సేవలను విస్తృతం చేయండి



డైరీ ఆవిష్కరిస్తున్న డీఏఓ సుబ్బారావు

పుట్టపర్తి అర్బన్: రైతులకు అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి(డీఏఓ) సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో జిల్లా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసోషియేషన్ ముద్రించిన వార్షిక డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎన్నో పథకాలను అమలు చేస్తోందని, వాటిని రైతులకు సక్రమంగా అందించాలన్నారు. ఏఓ నటరాజ్, సంఘం సభ్యులు కౌషిక్, అంజిబాబు నాయక్, త్రినాథ్‌రెడ్డి, బృందావని, షాన్ వాజ్, రఘు, నిఖిల్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి గెలిపించుకుందాం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కొత్తచెరువు: సంక్షేమసారథి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం కొత్తచెరువు బీసీ కాలనీ, కొండకింద కాలనీ, కమ్మపాళ్యంలో ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా సంక్షేమపథకాలు అందజేశామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగింటే ఓటేయాలని ముఖ్యమంత్రి అంటున్నారన్నారు.

జగన్‌ను ఎదుర్కొనే ధైర్యం లేకే బాబు పొత్తులు..

సంక్షేమం, అభివృద్ధి సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక చంద్రబాబు ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రి, 40 ఏళ్ల రాజకీయం అనే చంద్రబాబు ఏనాడు ఒంటరిగా పోటీ చేసింది లేదన్నారు. గతంలో ప్రధాని మోదీని విమర్శించి ఇప్పుడు జగన్‌ను చూసి భయపడి బీజేపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. నియోజకవర్గానికి సంబంధించి ముదిగుబ్బ నుంచి కోడూరు వరకు జాతీయ రహదారుల పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులకు సాగునీరు అందించే పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అగ్రిబోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, ఎంపీపీ గాయత్రి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, పుట్టపర్తి కన్వీనర్ నర్సారెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు అంగడి సోమశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రాధ నాగరాజు, నాయకులు కొడపగానిపల్లి రఘునాథ రెడ్డి, నరసింహారెడ్డి దాల్‌మిల్ సూరి, పాదయాత్ర వాల్మీకి శంకర్, వెంకటరాముడు, ఎల్లప్ప, టౌన్ కన్వీనర్ భాస్కర్, పూజారి పెద్దన్న, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేద్దాం

నల్లచెరువు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మల గెలుపునకు కృషి చేద్దామని వైఎస్సార్‌సీపీ నాయకులు పార్టీ శ్రేణులను కోరారు. గురువారం తవళంమర్రి గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి గడపకూ వెళ్లి జగనన్న చేసిన మంచిని వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించాలన్నారు. జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, జేసీఎస్ కన్వీనర్ షమీవుల్లా, సేవాదళ్ కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, రైతు విభాగం కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు సధాకర్‌రెడ్డి, నాయకులు, ఎం క్రిష్ణారెడ్డి, వై రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, రత్నశేఖర్‌రెడ్డి, కరీంఖాన్, నరసింహులు, శ్రీకంఠరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కేశవనగర్‌లో గురువారం సాయంత్రం పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వార్డుల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతున్నారా అని స్థానికుల ద్వారా వివరాలు ఆరా తీశారు. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం ప్రజలకు సూచించారు. అనంతరం పలు దుకాణాలు, వాహనాలను తనిఖీ చేశారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం



మద్దులచెర్వులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మద్దులచెర్వులో గురువారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. అలాగే నాడు–నేడు పథకం నిధులతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఆధునీకరించి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. గ్రామాల్లోనే గ్రామ సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని గుర్తు చేశారు. వలంటీర్ల ద్వారా పొద్దుపొడవకనే మీ ఇంటిముంగిటకే పింఛన్లు అందించిన ఘనత సీఎం జగన్‌ది అన్నారు. సంక్షేమ పథకాలు అందించడానికి జగనన్న వందల సార్లు బటన్ నొక్కారని, ఆయనకు మద్దకు మీరు వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఆయన విజయానికి తోడ్పాటును అందించాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థ, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, నాయకులు గద్దె పురుషోత్తంరెడ్డి, గద్దె సుబ్బిరెడ్డి, గద్దె కృష్ణారెడ్డి, బొమ్మక ఆదినారాయణరెడ్డి, మీసాల కేశవ రెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, సల్లాపురం బాలరమణారెడ్డి, యలక శ్రీనివాసరెడ్డి, బండారు పెద్దఓబిలేసు, బాలకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సన్నప్పయ్య, హనుమంతరెడ్డి, సర్పంచులు నారాయణస్వామి, వెంకటనారాయణరెడ్డి, శ్రీరాములు, ఆదెప్ప, ఎంపీటీసీ సభ్యులు చంద్రబాబు, కో ఆప్షన్ సభ్యులు బాబాఫక్రొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక

ధర్మవరం: సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నిండాయని వైఎస్సార్‌సీపీ ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి నివాసంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కౌన్సిలర్ పెణుజూరు నాగరాజు ఆధ్వర్యంలో 10వ వార్డు నుంచి టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద పిల్లలకు అమ్మఒడి, జగనన్న విద్యా, వసతి దీవెన పథకాల ద్వారా ఉచిత విద్య ఆరోగ్యశ్రీ ద్వారా బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల దాకా ఉచిత వైద్యం అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. నేతన్న నేస్తం ద్వారా నేతన్నలకు ఏడాదికి రూ.24వేలు ఒక్కో కటుంబానికి ఈ ఐదేళ్లు సాయం అందించామన్నారు. పేదలకు సంక్షేమం అందాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలన్నారు. రానున్న ఎన్నికలు పేద ప్రజలకు పెత్తందార్లుకు మధ్య జరిగే ఎన్నికలని, ప్రతి ఒక్కరూ పేద ప్రజల పక్షాన అండగా నిలిచిన జగనన్న నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. పార్టీలోకి చేరిన వారిలో షఫీ, ముబారక్, బాబ్‌జాన్, అహిల, షానూబీ, షహీనాభేగం, మహ్మద్‌రఫీ, నసీం,షమీమ్ తదితరులు ఉన్నారు.

ప్రజాశీర్వాదమే జగనన్న బలం



ఫ్యాను గుర్తుకే ఓటేయాలని అభ్యర్థిస్తున్న మక్బూల్ అహ్మద్

- ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

తలుపుల : ప్రజాశీర్వాదమే జగనన్న బలమని, అందుకే పార్టీ ఆవిర్భావం నుంచి ఏ పార్టీతో పొత్తు లేకుండా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వైఎస్సార్ సీపీ కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. వేపమానిపేట పంచాయతీలోని గంజివారిపల్లి, బోయపల్లి, ఎస్సీకాలనీ, కొత్తపూలవాండ్లపల్లి, కొత్తపల్లి హరిజనవాడ, గుర్రంగుండ్లపల్లి గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వివేకానందరెడ్డి, జెడ్పీటీసీ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఎస్ మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమం అంటే ఏంటో జగనన్న చేసి, చూపి నిరూపించాడని, తమ ఓట్లు జగనన్నకేనని ప్రజలు ముక్తకంఠంతో ప్రకటించారు. అనంతరం మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతికుటుంబానికి రూ.లక్షల్లో సంక్షేమం చేరాలంటే జగనన్నతోనే సాధ్యమన్నారు. ఈ ఎన్నికలు పెత్తందార్లు, పేదలకు జరుగుతున్న యుద్ధమని, అదమరచకుండా ఫ్యాను గుర్తుకే ఓట్లు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకొందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకే బాబు, వైఎస్సార్‌సీపీ లీగల్ అడ్వైజర్ లింగాల లోకేశ్వరరెడ్డి, నాయకులు జెరిపిటి గోపాలకృష్ణ, మదుసూధన్‌రెడ్డి, దివాన్‌వలి, ఉత్తారెడ్డి, శివారెడ్డి, దివాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, యరమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించండి

ముదిగుబ్బ: రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఏడీఏ ఆర్‌బీకేఎస్ బీఎస్ శ్రీనివాసులు ఏడీఏ సత్యనారాయణ ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను వ్యవసాయ కమిషనరేట్(గుంటూరు) సిబ్బంది తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్‌లు, విత్తనాల నాణ్యత ప్రమాణాలు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దుకాణాల ముందు ధరల బోర్డులను తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. విత్తనాలు కొన్న రైతులకు రశీదులను ఇవ్వాలన్నారు. ఏఓలు శివరామకృష్ణ, లక్ష్మీనరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

• నమో నారసింహా..

కదిరి: బ్రహ్మోత్సవాల సందర్భంగా ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగి పోతోంది. గురువారం రాత్రి స్వామివారు హంస వాహనంపై తిరువీధుల్లో ఊరేగారు. హంస వాహనాన్ని ఆలయ ఈఓ వి.శ్రీనివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఆలయ ప్రాంగణం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.



స్వామి సేవలో డోలు, నాదస్వర కళాకారులు



హంస వాహనాన్ని ప్రారంభిస్తున్న ఈఓ శ్రీనివాసరెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లండి



కార్యకర్తలతో బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని ఆ పార్టీ కదిరి అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో యర్రదొడ్డి గ్రామ సమీపంలో పంచాయతీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను జగనన్న 99 శాతం అమలు చేశామన్నారు. త్వరలో నవరత్నాలకంటే మెరుగైన మేనిఫెస్టోను ముఖ్యమంత్రి ప్రకటిస్తారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వరెడ్డి, జేసీసీ కన్వీనర్ లింగాల మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపిద్దాం



ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

బత్తలపల్లి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కోసం మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక టీచర్స్ కాలనీ, వడ్డెర వీధి, మైనార్టీ కాలనీ, మారుతినగర్, తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేశామన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని, ప్రతి ఓటరు ఫ్యాను గుర్తుపై ఎంపీ, ఎమ్మెల్యేలకు రెండు ఓట్లు వేయాలని కోరారు. జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, మండల మంజుల, ఉప సర్పంచు కోటి గోపీనాథ్, యువజన నాయకులు కోటి సురేష్, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, నాయకులు కోటి వీరనారప్ప, మందల నారాయణ, వక్కల శంకరయ్య, వడ్డె ప్రసాద్, సంజీవరాయుడు, తిరుపతయ్య, సన్న పెద్దన్న, సంద్రా రామకృష్ణ, కుమ్మర వెంకటరమణ, ఎస్సీ సెల్ నాయకులు మునలప్ప పాల్గొన్నారు.

వృద్ధులకు వస్త్రదానం

ధర్మవరం రూరల్: గొట్లూరు అనాథాశ్రమంలోని వృద్ధులు, అనాథలకు గురువారం యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, బాస్కెట్ బాల్ అసోషియేషన్ ఆర్గనైజింగ్ అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వస్త్రదానం, అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ చేయాలి

చెన్నేకొత్తపల్లి: ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుజ్జల సురేష్ కోరారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎంతో వెనుక బడిన ప్రాంతం అయిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఫాదర్ ఫెర్రర్ ఆర్డీటీ సంస్థను స్థాపించారని తెలిపారు. విద్య, వైద్యం కోసం ఎంతో కృషి చేశారన్నారు. విదేశీ దాతలు అందిస్తున్న విరాళాలతో ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న ఆర్డీటీ ఎఫ్.సీ.ఆర్.ఏను (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేటరీ యాక్ట్) కేంద్ర ప్రభుత్వం వెంటనే రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీటీ ద్వారా ఎంతో మంది ఉపాధి పొందుతున్నారన్నారు.

ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

చెన్నేకొత్తపల్లి: విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓలు మున్వర్‌బాషా, ప్రసన్నకుమార్ నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు చెన్నేకొత్తపల్లిలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

పిల్లలను బడుల్లో చేర్పించాలి

చెన్నేకొత్తపల్లి: విద్యాహక్కు చట్టం కింద బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఎంఈఓలు మున్వర్ బాషా, ప్రసన్నకుమార్ నాయుడు సూచించారు. గురువారం ఎమ్మార్సీలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది రాంసుబ్బారెడ్డి, శివారెడ్డి, వెంకటేష్, శివయ్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌ఐగా రంగానాయక్

గాండ్లపెంట: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా రంగానాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల్లో భాగంగా బుక్కపట్నం పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఈయనను ఇక్కడి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ క్రిష్ణవేణి, సిబ్బంది ఏఎస్‌ఐకు అభినందనలు తెలిపారు.

చెక్‌పోస్ట్‌ల ఏర్పాటు

అమడగూరు: ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గురువారం మండలంలో కొత్తగా రెండు చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రామనాథరెడ్డి, ఎస్‌ఐ మగ్బూల్‌బాషా తెలిపారు. కర్ణాటక బార్డర్ ప్రాంతాలపైన బిళ్లూరు క్రాస్, వెంకటనారాయణపల్లి క్రాస్‌లో చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశామని, వాటిలో విధులు నిర్వహించడానికి కొత్తగా 6 మంది సిబ్బందిని నియమించామన్నారు. దారిలో వచ్చి వెళ్లే ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు

తలుపుల: ఎన్నికల నియమావళిని ఎవరూ ఉల్లంఘించకూడదని తహసీల్దార్ రామకుమారి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామకుమారి, ఆర్‌ఐ శ్రీనివాస్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఏరాజకీయ పార్టీకి చెందిన హోర్డింగులు, జెండాలు, వాల్ పెయింటింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఉంచరాదన్నారు. ఏ వాహనానికి పర్మిషన్ తీసుకొన్నారో, ఆ వాహనానికి ముందు, వెనుక పర్మిషన్ కాగితాన్ని అతికించాలన్నారు.

నల్లచెరువు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్నికల నియమాల అమలుపై ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో అధికారులు సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాణెమ్మ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు పరచాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొంటే సమాచారం అందించాలన్నారు. ఎంఈఓ తిరుపాల్ నాయక్ ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలో వంశీకృష్ణ అనే వ్యక్తి గురువారం ఆత్మహత్యాయత్నించాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు. ఇందిరానగర్‌కు చెందిన వంశీకృష్ణ ఇంటి సమీపంలో శరీరంపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు గమనించి వెంటనే మంటలను ఆర్పివేసి అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి అనంతపురానికి రెఫర్ చేశారు. ఘటనకు కారణాలు తెలియలేదని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఎంవీఐగా లహరి

ముదిగుబ్బ: మండల కేంద్రానికి చెందిన చిగిచెర్ల గురుప్రసాద్ కుమార్తె లహరి బుధవారం రాత్రి విడుదలైన ఫలితాల్లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ)గా ఎంపికై ంది. ఈమె ఇటీవల ఎస్‌ఐగా ఎంపికైన విషయం తెలిసిందే. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు ఆమెకు స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేశారు.

నేడు 'దుద్దుకుంట' ప్రచారం

పుట్టపర్తి రూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సత్యమ్మ గుడి వద్ద నుంచి శుక్రవారం ప్రచారం నిర్వహించనున్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని నాయకులు కోరారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

బత్తలపల్లి: ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురం–శ్రీసత్యసాయి జిల్లా సరిహద్దులోని జాతీయ రహదారిపై యర్రాయపల్లి సమీపంలో గురువారం చెక్‌పోస్టును ఆయన ప్రారంభించారు. ఎస్‌ఐ శ్రీనివాసులు, ఏఎస్‌ఐలు సోమశేఖర్‌మూర్తి, తిరుపాలు పాల్గొన్నారు.

బత్తలపల్లి: గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మవరం రూరల్ సీఐ ఆరోహణరావు, బత్తలపల్లి ఎస్‌ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం మాల్యవంతంలో ధర్మవరం రూరల్ సర్కిల్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం అనుమానితుల ఇళ్లు, రౌడీ షీటర్లు, బెల్ట్‌షాపులు తనిఖీలు నిర్వహించారు. ధర్మవరం రూరల్ ఎస్‌ఐ నరేంద్ర, ఏఎస్‌ఐలు తిరుపాలు, సోమశేఖర్‌మూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు ప్రజలకు సూచించారు. గురువారం ని కనుముక్కల గ్రామంలో స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక భద్రతా బలగాలతో ధర్మవరం డీఎస్పీ ఫృధ్వీతేజ, రామగిరి సీఐ శివ ఆంజనేయులు కవాతు నిర్వహించారు.